
దశరయ్య, యశోదమ్మ దంపతులు విజయవాడలో వివాహానంతరం కనకదుర్గ గుడిదగ్గర కొత్త కాపురం ఏర్పాటు చేసుకున్నారు.

దశరయ్య మొదటి వుద్యోగమది. ఇద్దరూ సంప్రదాయ కుటుంబం నుంచి వచ్చినవారు గనుక క్రొత్త కాపురపు చిక్కులను యధావిధిగా పరిష్కారం చేసుకుంటూ జీవితం సాఫీగా సాగిస్తున్నారు.

# ఓ జానకి కథ

డాక్టర్ కె. లక్ష్మి రఘురామయ్య




కాలగతిని వారికి ఇద్దరుబిడ్డలు కలిగారు మొదటి బిడ్డ విమల, రెండవ బిడ్డ మురళీ కృష్ణ. ఈ చిన్ని కృష్ణజననంలో తల్లిపురిటి వ్యాధితో చనిపోయింది. పట్టణవాసి అయినా కూడా యశోదమ్మకు ఆనాడు సరైన వైద్య సహాయం లభించక, రక్తసహాయం దొరకక తన స్వగృహంలో మరణించింది. యశోదమ్మ తల్లిదండ్రులు వచ్చి ఆ పసి కందులను తమ ఇంటికి తీసుకొనివెళ్ళడానికి సంసిద్ధులయ్యారు. కాని దశరయ్య తమప్రేమ ఫలాలను వారికి అప్పగించ లేదు. చేసేదిలేక అత్తమామలు ఇంటికి తిరిగి వెళ్ళారు. పాపం దశరయ్య ఆ మూడేండ్ల పిల్లను, రోజుల కృష్ణను చూసుకోలేకసతమతమయ్యేవాడు. దశరయ్య తలిదండ్రులు చిన్ననాడే మరణించారు. అక్క చెల్లెళ్ళుగాని, అన్నదమ్ములుగాని లేని ఏకాకి దశరయ్య తన బిడ్డలను పెంచ లేక మనోవ్యధతో రోజు రోజుకీ కృంగి పోతున్నా. తన వుద్యోగం గాని, తన హోదా గాని ఈ పరిస్థితులలో ఎట్టి సహకారం ఇవ్వలేకపోయింది. అనేకసార్లు తాను చచ్చి యశోద బ్రతికుంటే బాగుండే దనుకొన్నాడు. యశోద బ్రతికి వుంటే పక్షిలాగ ఈ పిల్లలిద్దరిని ఎంత జాగ్రత్తగా కాపాడేదో గదా!

పిల్లలుఆహారస్నానపానాదులుసరిగా లేక అలమటిస్తున్నారు. ఇంటి ప్రక్కనున్న వారు స్నేహితులు, బంధువులుఏమీ చేయలేక దశరయ్యకు ఎన్నెన్నో సలహాలిస్తున్నారు. దశరయ్యను అత్త మామలు మరల వివాహం చేసుకొనమని నిర్బంధించడం ప్రారంభించారు. యశోద పినతల్లి కూతుర్ని చిన్నదైనా ఈడు జోడు కాకపోయినా తమ మనుమల కోసం దశరయ్యను వివాహ మాడమని నిర్బంధించారు. దశరయ్యకు రెండవ వివాహమన్న ఏమాత్రము గిట్టదు. ఎలాగైనా తన పిల్లలను తనే పెంచగలనని అత్తమామల మాట పెడచెవిని పెట్టాడు. అయితేవారుదశరయ్యవెంటబడిపోరియశోద

ఏడూరి తరువాత పధ్నాలుగేళ్ళ జానకినిచ్చి వివాహం చేశారు. ఆనాటి నుంచి దశరథయ్య యింట్లో పొయ్యిలో నుంచి పిల్లి లేచింది. సమయానికి తనకు భోజనాలు. పిల్లలకన్నీ సదుపాయాలు అమిరాయి. పధ్నాలుగేళ్ళ పిల్ల పాపం తన పిల్లలకు చాకిరీ చేస్తున్నదని జానకిని దశరయ్య తన బిడ్డలతోపాటు అల్లారు ముద్దుగా కాపాడుతున్నాడు. పిల్లలు దినదినాభివృద్ధి పొందారు. ఇద్దరు హైస్కూలు చదువులు పూర్తి చేశారు. దశరయ్య విమలకు బంధువర్గంలో ఒక వరుని చూసి సంప్రదాయసిద్ధంగా వివాహం చేశాడు మురళీకృష్ణ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తరువాత మద్రాసు ఇంజనీరింగు కాలేజీకి పంపేడు.

జానకి పెండ్లయి పద్దెనిమిది సంవత్సరాలయినా కడుపు పండనందుకు దశరయ్య అత్తమామలు ఎంతో బాధపడ్డారు. ఆమెచేత ఎన్నో నోములు, వ్రతములు చేయించారు. పుట్టింటివారు ఆమెను ఎన్నో యాత్రలు చేయించారు. అప్పటివరకు జానకిని దశరయ్య వంట మనిషిగా, తన పిల్లల పోషకురాలుగానే చూశాడని చెప్పడం సత్య దూరం అవుతుంది. ఆమె ఎంతో చిన్నది. కష్టపడుతున్నదని ఏమరక ఆమెను నిత్యం కాపాడుకుందేవాడు. కామవాంఛ కన్నా ప్రేమవాంఛ. బంధము బలంగ వున్నదనే చెప్పాలి. అనురాగంకన్నా ఆదరం ఎక్కువైనదేమో. ఆమె నోరు విప్పి అడగకముందే ఆమెకు కావలసిన నగలు, చీరెలు కొని పెట్టేవాడు. ప్రతివారం సినిమాకు తీసుకొని వెళ్తున్నాడు. నిత్యం ఆమెకు పని పాటలలో సహాయం చేయడానికి కావలసినంతమంది నౌకర్లను నియమించాడు. జానకి భోగిగా కాలక్షేపం చేసింది. ఏ కొదవా లేకుండా జానకి సంతృప్తిగాగడపడమే దశరయ్యకు ఆనందం కలిగిస్తోంది. తన కర్తవ్యపాలనలో దశరయ్య సంతృప్తిగానే జీవిస్తున్నాడు. జానకికి పిల్లలు లేరన్న వ్యధ దశరయ్య అత్తమామలకు. జానకి తల్లి దండ్రులకు మాత్రమే వుండటంచేత జానకి, దశరయ్యల జీవితం హాయిగా, సాఫీగా సాగిపోతోంది.

ప్రక్క ఇంటికి క్రొత్తగా అద్దెకు వచ్చిన వకీలు ఆనందబాబుకు దశరయ్యకు మంచి స్నేహం కుదిరింది. తరచు ఆనందబాబు దశరయ్య ఇంటిలోనే భోంచేస్తున్నాడు. ఆనందబాబు ఆస్తిపరుడు. జిల్లా కోర్టులో కేసులకొరకు తరచు బందరు వెళ్ళివస్తు న్నాడు. బందరునుంచి వచ్చేటప్పుడు ఒక వీశెడు బందరుమిఠాయి పొట్లం కట్టించుకు వచ్చి దానిని దశరయ్య ఇంట్లో పెట్టి తన ఇంటికి వెళ్ళేవాడు. దశరయ్య, ఆనందబాబు, జానకి ఇరుగు పొరుగు వారిలా కాక ఒక్క కుటుంబంలోని వారిలా చాలా కలిసి మెలిసి ఉంటున్నారు.

జానకి తల్లిదండ్రులు, ఆనందబాబు తల్లి దండ్రులు విజయవాడ వచ్చినప్పుడు వారి యిల్లు, వీరి యిల్లు అని అరమరికలు లేకుండా ఆ యింట్లోంచి ఈ యింట్లోకి, ఈ యింట్లోనుంచి ఆ యింటోకి వస్తూ పోతూవున్న నాల్గురోజులు ఎంతో ఆప్యాయంగా కాలక్షేపం చేసేవారు.

మాఘమాసంలో పెండ్లయిన విమల అత్తవారింటి నుంచి వచ్చి శ్రావణమాసం నోములు నోచుకొని వెళ్ళింది. దీపావళికి, సంక్రాంతికి అల్లుడు చంద్రమోహనుతో వచ్చి వెళ్ళింది. వారికి జానకి పండగముచ్చట్లన్నీ తీర్చి పంపింది. ఉగాదినాటికి రమ్మని కబురంపింది. కాని చంద్రమోహను నెల తప్పిన తన భార్యను యిప్పుడు పంపనని జాబు వ్రాశాడు. శ్రావణ మాసంలో సీమంతానికి జానకి విమల కాపురం ఉన్న ఏలూరు వెళ్ళి ఆమెను వెంటబెట్టుకుని వచ్చింది. దీపావళికి ముందు విమలకు పురుడుపోసి, సంక్రాంతి పండుగ కాగానే చీర సారెలతో ఆమెను ఏలూరు సాగనంపింది. మనుమరాలిని చూసుకొని దశరయ్య ఉప్పొంగిపోయాడు. విమల బిడ్డ నెత్తుకొని పోయే టప్పుడు యశోదమ్మే ఆ బిడ్డగా పుట్టినట్లు— సంబరపడి. "అమ్మా విమలా! యశోదను జాగ్రత్తగా చూసుకోమ్మ"ని చెప్పాడు. తండ్రి ఊహ గ్రహించిన విమల "నాన్నా నేనూ పాపకు యశోదనే పేరు పెట్టుకుందామనుకున్నాను". అని ప్రశ్నార్థకంగా తండ్రివేపు చూసింది. "అమ్మ పేరు పెట్టుకోవటానికి ముహూర్తాలు, లగ్నాలు అవసరం లేదమ్మా"ని కళ్ళు తుడుచుకున్నాడు.

విమల వెళ్ళినప్పటినుంచి జానకి అదోలా వుంటోంది. నలతగా వుంటున్నది. ఒక్కపూటలేచి ఒక్కపూట లేవకుండా వుంటున్నది. కుమార్తె పురుడుపోసి అలసిపోయిందని దశరయ్య జానకిని ఎన్నిసార్లో "తల్లిలేని పిల్లకు పురుడుపోసి పంపావు కనకదుర్గ కరుణిస్తుందిలే అని తల నిమురుతూ జానకిని అనేకవిధాల అభినందిచేవాడు.

కనకదుర్గ మహత్యమో, మురళి యేమోశేషమో, జానకి అదృష్టమో ఉగాది నాటికి జానకి నెలతప్పిందని తెలిసి దశరయ్య మురిసిపోయాడు. అత్తమామలకు కబురుపంపాడు. విమలకు జాబు వ్రాశాడు. మద్రాసు వెళ్ళే మిత్రులతో మద్రాసులో వున్న మురళికి కూడా శుభవార్త తెలియపరచాడు. సరిగ్గా సంక్రాంతి పండుగనాడు జానకి ఒక ఆడపిల్లను ప్రసవించింది. ఆడపిల్లని ఎవరూ బాధపడలేదు. "మహాభాగ్యం, శ్రీ మహాలక్ష్మి మాకుపుట్టింద"ని యింటిల్లిపాదీ సంతోషించారు. దశరయ్య జానికమ్మల బిడ్డపేరు చివరకు మహాలక్ష్మిగానే స్థిరపడిపోయింది.

మహాలక్ష్మి అతి గారాబంగా పెరుగుతోంది. దినదినాభివృద్ధి చెందుతోంది. జిలిబిలి పలుకులతో తల్లిదండ్రుల హృదయాలను ఆనంద సాగరంలో ముంచుతూవుంది. మహాలక్ష్మికి ఆనందబాబంటే చాలాయిష్టం. ఆయన కోర్టునుంచి రాగానే ఆయన వెంట బడిపరిగెత్తి ఆయనింటిలోకి వెళ్ళేది. మహాలక్ష్మి తన యింటికి వస్తుందని బిస్కెట్లు కొని రోజూ ఒకటి రెండు డబ్బాలోంచి తీసి యిచ్చేవాడు. వచ్చే ఏడు తాను రిటైరవబోతున్నాడు కనుక. ఈ సంవత్సరం మహాలక్ష్మి మూడో పుట్టిన రోజు మహా ఘనంగా చేయాలని దశరయ్య



నిశ్చయించుకున్నాడు. జానకి. దశరయ్యలకు వచ్చే పెన్షన్ ఎక్కడుంటాయో. ఏమోనని బెంగ. రిటైరయ్యే వుద్యోగస్తులు కొందరు రిటైరవుతున్నామని ఆనందిస్తే కొందరు ముందుగానే బెంగతో కృంగిపోతుంటారు. ఈ రకానికి చెందిన దశరయ్య జానకిలు తాము రిటైరైపోతే ఏమి చెయ్యాలనే సమస్యపై చర్చలతో రోజూ కాలక్షేపం చేస్తుండేవారు.

మహాలక్ష్మి పుట్టిన రోజునాడు అన్ని బెంగలు మర్చిపోయి పుదయమే కనకదుర్గ దర్శనం చేసుకొని మహాలక్ష్మికి క్రొత్త బట్టలు కట్టి. క్రొత్తగా చేయించిన పులిగోరు ముత్యాల దండలు వేసి మహాలక్ష్మిని తమ మధ్య కూర్చొబెటుకొని ఫొటో తీయించుకున్నారు. మధ్యాహ్నం కొంతమందికి. సాయంత్రం కొంత మందికి రాత్రి విందుతో వారి స్నేహితులని. బంధువులందరినీ సత్కరించి అలసి మేడ మీద వరండాలో పడక కుర్చీలో కూర్చొని విశ్రాంతి తీసుకుంటున్న దశరయ్యకు గ్లాసుతో పాలు తీసుకొచ్చింది జానకి. వరండాలో లైట్లు వేవు. చీకటిగావుంది. బంధువులు. స్నేహితులందరూ వెళ్ళిపోయారు. మేడ మీద గది శుభ్రం చేస్తున్న గంగితో గోవిందు. అమ్మగారు. అయ్యగారు వరండాలో పున్న సంగతి చూడక ఏమే గంగీ మాలచ్చిపాప అంతా ఆనంద బాబల్లేనే వుంది కదే. అంటే గంగి "అవునే ఆనందబాబు ఫొటోనే" అన్నది. జానకి గుండెలో రాయిపడ్డది. దశరయ్య తల మీద శిలపడ్డది. జానకి పాలగ్లాసు అక్కడ పెట్టి వెళ్ళిపోయింది. దశరయ్య పాలు తూములోకి విసిరిపోసి. అక్కడ నుంచి లేచి పోయాడు.

*   *   *

మాటాపలుకూ లేకుండానే దశరయ్య. జానకి యింట్లో మసలుకుంటున్నారు. లచ్చిపాప కార్యక్రమం మామూలే స్వర్గధామంగా పున్న వారిల్లు క్షణంలో నరకమైంది. ఆ రోజు ఆదివారం దశరయ్య ఆఫీసుకు వెళ్ళలేదు. ఇంట్లోనే పున్నాడు. మధ్యాహ్నం మూడు గంటలకు వారి యింటి ముందు గందరగోళం! ఏమంటే ఏమున్నారు. "దశరయ్య చనిపోయాడు పాపం భోంచేసిన తరువాత వాంతి చేసుకొని అకస్మాత్తుగా పోయాడు పాపం. మంచివాడు" అని అందరూ అక్కడ మూగి సానుభూతితో చెప్పుకుంటున్నారు. జానకి తల్లిదండ్రులు. బంధుమిత్రులు వచ్చారు. యశోదమ్మ తల్లిదండ్రులు. విమల చంద్రమోహనులు. చిన్న యశోదమ్మతో సహా వచ్చి వాలారు మురళీకృష్ణ వచ్చి తండ్రి దినవారాలు యథావిధిగా జరిపించారు. జానకిని. మహాలక్ష్మిని తమ గ్రామం తీసుకొని వెళ్ళడానికి ఆమె తల్లిదండ్రులు ప్రయత్నించారు. ససేమిరా పల్లెటూరు రానంది జానకి.

తన బిడ్డకు తాను బస్తీలో చదువు చెప్పించుకోవాలని విజయవాడలో వుండవలసిందే అంది. యశోదమ్మ తల్లితండ్రులు. "ఇప్పటి నుంచి ఏమి చదువే జానకీ! నీ కూతురు చదివే రోజులొచ్చినప్పుడు విజయవాడ వద్దువుగానిలే ఇప్పుడు పామర్రు వెళ్ళమ"ని ఎంత చెప్పినా వినలేదు.

మురళీకృష్ణ "పిన్నీ పోనీ మద్రాసులో ఇల్లు బాడిగకు తీసుకుంటాన"ని బతిమాలినా. "మద్రాసు చదువు ఇప్పుడు కాదుకదా. ఇప్పటికి విజయవాడ చాలులే" అని జానకి విజయవాడలోనే వుండిపోటానికి నిశ్చయించుకున్నది. దశరయ్య దినమైన తరువాత బంధువర్గమంతా ఎవరివారిని వాళ్ళు వెళ్ళిపోయారు. ఇంటిలో జానకి. మహాలక్ష్మి మిగిలిపోయారు.

రిటైరవుతానని దశరయ్య ఆస్తిపాస్తులన్నీ భార్య పేర వ్రాసి జాగ్రత్తపడే వున్నాడు. విమలకు! మురళీకృష్ణకు యివ్వదలచుకున్నది యిదివరకే యిచ్చేశాడు. కనుక జానకి ఆర్థిక యిబ్బందులు లేక పట్టణంలో కాపురం సాఫీగా సాగిస్తోంది. ఇంటిలో కొంచెం మార్పులు చేసి సగం అద్దెకిస్తే తనకు తోడు కూడా ఎవరైనా వుంటారని జానకి యింటి రిపేరు చేయించడానికి కూడా ఆలోచిస్తోంది. మగదిక్కు లేక ఏవైనా బయటిపనులు ఆనందబాబు గుమాస్తా చేత చేయించుకుంటూ వుండేది.

ఇంతలో విజయవాడలోని గుసగుసలు పామర్రు. ఏలూరు. మద్రాసు వరకు వెళ్ళాయి. మోపిదేవిలో వున్న యశోదమ్మ తల్లిదండ్రుల చెవిని కూడా పడ్డాయి. వెంటనే వారు బయలుదేరివచ్చి జానకిని నిలవేశారు. కాని జానకి నోటి నుంచి ఒక్క మాటైన బయటకు రాలేదు. బెల్లంకొట్టిన రాయిలా శిలాకారంలో వుంది. వారున్న పదిరోజులూ అంతే. ఈ ఇంట్లో గొడవంతా విన్న ఆనందబాబు చడీచప్పుడు లేకుండా ఆ ఇల్లు వదిలి పటమటలో కాపురం పెట్టాడు. అతని తల్లిదండ్రులు వెంటనే ముహూర్తం పెట్టించి ఒక పెద్దింటి బిడ్డను తెచ్చి వివాహం చేశారు. అతను ఆ గృహిణితో సలక్షణంగా కాపురం చేస్తున్నాడు. యశోదమ్మ తల్లిదండ్రులు జానకి ప్రవర్తనకు విసిగి వేసారి తప్పు చేసింది యింకా ఏమి చెప్తుందిలే దాని ఖర్మ అది అనుభవిస్తుందని వచ్చిన దారిని యింటికి వెళ్ళడానికి


# కాలమ్ వాటని కథ

## పాపం నిత్యానందం

హనీమూన్‌లో కూడా అదేపనిగా నవలలు చదువుతూ. చదివినవి చదివినట్టు డైరీ వ్రాస్తున్నాడు. ప్రముఖ రచయిత నిత్యానందం.

నిత్యానందం నవలలు. కథలు చదివి చదివి చాలామందిలాగే రమణి అతన్ని అభిమానించింది. చివరికి అతనిని ప్రేమించి. పెళ్ళి చేసుకుంది.

అయితే పెళ్ళయిన వారం పదిరోజుల్లోనే అతన్ని కథలు. నవలల ప్లాట్లు చెప్పమని ప్రాణం తీసి రోజూ చాలా విషయాలే చెప్పించుకుంది.



నిత్యానందం భార్య అయినందుకు ఆమెకు మొదట గర్వంగానే వుండేది. అయితే నిత్యానందం "ఆ: ఇప్పుడు మూడ్ వచ్చింది" అంటూ ఎప్పుడు మొదలెడితే అప్పుడు తెల్లవారగితాలు. పెన్నుతో కూర్చోవటం ఆమెకు చిరాకు అనిపించింది. అన్నిటికంటే ముందు. అతను డైరీ రాస్తూ చాలాసేపు కూర్చోవటం మరీ కష్టమనిపించేది.

ఒకరోజు రమణి నిత్యానందం కోసం బెడ్ మీద చూసుకొని ఉండిఉండి. ఎంత పొద్దుపోయినా రాకపోవటంతో విసుగు పుట్టి వెళ్ళి చూసింది.

నిత్యానందం కాలమే మరచిపోయినట్టు అదేపనిగా డైరీ వ్రాస్తున్నాడు.

దానితో వళ్ళు మండిన రమణి "ఆ డైరీ అన్నా కాకపోతిని.... కాస్సేపు మీ చేతుల్లో నన్నా ఉండేదాన్ని!" అంది బాధగా.

వెంటనే నిత్యానందం "ఆ డైరీ అయి వుంటే కనీసం సంవత్సరం అయ్యేప్పటికన్నా మార్చటానికి వీలుండేది:" అన్నాడు డైరీ వ్రాసుకుంటూ. రమణి ఇక మాట్లాడలేదు.

—ఎం. డి. సౌజన్య

బయలుదేరారు. కాని ఈసారి జానకిని తమ స్వగ్రామానికి రమ్మని గాని, పామర్రు వెళ్ళమనిగాని చెప్పలేదు. "మీకూ మాకూ ఋణం తీరింద"ని చెప్పి వారిదారిన వారు వెళ్ళారు. జానకి తల్లిదండ్రులు కూడా వారి ఋణం కూడా తీరిందనుకొనేమో మళ్ళీ జానకియింట్లో కాలైనా పెట్టలేదు. మురళీ కృష్ణ జాబులు వ్రాయడం మాని వేశాడు.

కాని యివ్వేమీ జానకికి యిబ్బంది కలిగించలేదు. ఆమె యధాలాపంగా కాలక్షేపం విజయవాడలోనే చేసింది. మహాలక్ష్మి గారానికి అంతులేదు ఆడింది ఆట పాడింది పాటగా చెలామణి అవుతున్నది. కొండ మీద కోతినైనా తెచ్చి పెట్టేందుకు జానకమ్మ సిద్ధంగానే వుండేది. ఎట్లాగో అతి కష్టంమీద మహాలక్ష్మి పదవ తరగతి పరీక్షకు కూర్చున్నాననిపించింది. స్నేహితులతో అప్పుడే హంపీయాత్ర చేసి తిరిగి వచ్చిన మహాలక్ష్మికి పరీక్ష ఫలితాలు కలత కలిగించలేదు. జానకమ్మ "పరీక్ష పోయిందే" అన్నదానికి "పోతేపోయింది లేవే యిప్పుడేమి మునిగిపోయింద"న్న సుపుత్రిక జవాబేమీ బాధ కలిగించలేదు. మధ్యాహ్నం కాఫీ త్రాగుతూ, అమ్మా! బందరు కాపురం మార్చాల"న్న కుమారరత్నం మాట కూడా ఆశ్చర్యం కలిగించలేదు.

ఆ యింట పుట్టిన పక్షి కది మామూలే. ఏమి చెయ్యాలక్కడని మాత్రం ఆసక్తి చూపగా ఫలానా కాలేజీలో చేర్తాను. అక్కడ పరీక్ష తప్పిన అభ్యర్థులను తీసుకుంటారని జవాబు చెప్పింది.

కుమార్తెగారి మనస్సు తెలియగానే అమ్మగారు క్షణం వృధా చెయ్యకుండా విజయవాడ యిల్లు అద్దెకివ్వడం, బందరులోరామా నాయుడుపేటలో ఇంకో యిల్లు అద్దెకు తీసుకుని రంగం అక్కడకు మార్చటం జరిగాయి. కాలేజీ తెరిచేటప్పటికి మహాలక్ష్మి సమేతంగా జానకమ్మ బందరులో కాపురం పెట్టడం, మహాలక్ష్మి జూనియర్ ఇంటరు మీడియట్ క్లాసులో జాయిన్ కావటం జరిగిపోయింది.




ఇటీవల హైదరాబాద్ త్యాగరాయ గానసభలో కూచిపూడి నృత్యం ప్రదర్శించిన శ్రీమతి సుశీలా నారాయణ్


ఓ రోజు కాలేజీ ప్రిన్సిపాలుగారికి ఫ్రెంచిపేటలోని జట్కా బండివానితో సహా చిలకలపూడి సముద్ర స్నానానికి వెళ్ళిన మహాలక్ష్మి దివ్యదర్శనం కావడంతో, ఆమెను కాలేజీలో నుంచి డిస్మిస్ చేయగా కాలేజీ చదువులకు గుడ్‌బై చెప్పి తల్లీ కూతుళ్లు త్వరలోనే విజయవాడ చేరుకున్నారు. నాలుగు సంవత్సరాలు కృష్ణా నది వరవిడిలాగానే మహాలక్ష్మి జీవితం పుధృతంగానే సాగిపోయింది. ఈ నాలుగేళ్లు విజయవాడ రిహైరింగు రూములో సూర్యారావుతో సరసం, కృష్ణాప్రెస్ ప్రొప్రయిటరు శంకరరావుతో విరసం, వకీలు శివరామకృష్ణయ్యతో బేరం వగైరాలన్నీ ముగిసిన తరువాత మహాలక్ష్మి మార్కెట్టులో మారని లక్ష్మీనర్సాయి కూర్చుంది.

జానకమ్మ తన గారాబు పట్టికై చేసిన వివాహ ప్రయత్నాలన్నీ వమ్మయిపోయాయి. ఆమెకుగాని, ఆమె కుమారీ రత్నంకుగాని పోగొట్టుకోటానికి సిగ్గుగాని, మర్యాదగాని లేనికారణం వలన వారు నిరభ్యంతరంగా నిరాటంకంగా వారి కార్యక్రమాలు సాగిస్తున్నారు. చతురోపాయాలతో అందగాళ్ళను సిరిసంపదగల యువకులను, చదువుకున్న శ్రీమంతులను, ఉద్యోగస్తులను, వ్యాపారస్తులను, రాజకీయవేత్తలను తమ వలలో వేసుకొనడమే వ్యాపారంగా పెట్టుకోవడంతో బజారున పడ్డారు. అందరూ వాళ్ళను చూసి ఏవగించుకునేవారే, తప్పించుకునేవారే, అసహ్యించుకునేవారే. కాని అరటిపండు వలిచి చేతిలో పెట్టినట్లు పనసపండు వలచి తేనెలో వేసినట్లు తల్లీ కూతుళ్ళ మాటలు చెప్పి కొందరు అమాయకులను పల్టీలు కొట్టించి పొట్టపోసుకొంటున్నారు.

అమ్మగారి పోషణకు అమ్మాయిగారి వైభవానికి ఎంత డబ్బయినా చాలదాయెను. శంకరరావు ప్రెస్ సూర్యారావు ఆస్తి కైంకర్యమైనా కూడా వీరిద్దరికి ఆర్థిక యిబ్బందులెక్కువైనాయి. లక్ష్మీ శారీ డిపోలో బిల్లు, ధనలక్ష్మి జ్యూయలర్సు బిల్లు కట్టడానికి ఏరావో మూర్తో వారికి ప్రాప్తం కాలేదు. అందుచేత జానకమ్మ యింటి-బయట కాలు పెట్టడం మానేసింది. వృద్ధనారీ పతివ్రత. ఇంటిలో చేసేది లేక భగవద్గీతా పారాయణం ప్రారంభించింది. వయస్సుకు తగ్గ వృత్తి అరటిపండు, కొబ్బరికాయలు, హారతి కానుకలతో తృప్తిచెందుతూంది. కాని మహాలక్ష్మికివి ఏ పాటి? ఆమె చూపులు దూరదూర ప్రదేశాలకు ప్రసరించాయి.

ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసులకు విమాన ప్రయాణాలు చేయనారంభించింది. దేహ ధర్మం, వయోధర్మం






ఎవ్వరికీ తప్పవు కదా. విమాన ప్రయాణాలకు పెట్టుబడి పెట్టేవాళ్ళు తగ్గిపోయారు. కాలుగాలిన పిల్లివలె యింటికి రావాలనుకునే సమయంలో అమ్మ మంచానబడింది. గంగి గోవిందులు మళ్ళీ జానకమ్మ సేవకు కుదిరారు. జానకమ్మ అస్వస్థత తెలిసి మహాలక్ష్మి విమానం దిగింది.

వకీలు శివరామకృష్ణయ్యకు కబురంపింది. అమ్మ ఆస్తి తనపేర వ్రాయడానికి ఏర్పాట్లుచేయించింది. తనకు ఆ ఆస్తి సంక్రమిస్తుందో లేదో అనే భయంచేత తొందర పడింది. కారణం తల్లి తనతో ఈ మధ్య సరిగా మాటలాడకపోవటమే. జానకమ్మ తన ఆస్తినంతా మహాలక్ష్మికే యిచ్చేటట్లు నటిస్తున్నది. ఇంతలోకే ఆమెకు మైకం వచ్చి స్పృహలేకుండా పడిపోయింది. పడిపోయిన అమ్మతో మహాలక్ష్మి కేమిపని!? శివరామకృష్ణయ్య. మహాలక్ష్మి కృష్ణానదీ తీరానికి విహారానికి వెళ్ళారు. జానకమ్మకు తెలివివచ్చింది. గోవిందుడు శివరామకృష్ణయ్య. మహాలక్ష్మి వచ్చివెళ్ళిన సంగతి జానకమ్మకు చెప్పగా— అసలే మహాలక్ష్మి తనకు అనారోగ్యంగా వున్నా విమానంలో అక్కడక్కడ తిరగడం తన గురించి ఏమాత్రం పట్టించుకొనకపోవడం. అనవసరంగా తన ఆస్తి అంతా తనచేత ఖర్చు చేయించిన విధం తలచుకొని తలచుకొని ఆమెకు మహాలక్ష్మి మీద అంతులేని కోపం వస్తుంది; ఇప్పుడు మహాలక్ష్మి వచ్చిందని విని సంతోషించలేదు. తనవద్ద ఆస్తి పెద్దగా ఏమీ మిగలలేదు. వంటిమీద నగలు. వున్నయిల్లు తప్ప వేరే ఏమీ లేవు. శివరామకృష్ణయ్యతో సహా మహాలక్ష్మి వచ్చిందని తెలిసి మరీ పట్టలేని ఆగ్రహంలో పడింది.

ఆ కోపంలో జానకి గోవిందుచేత ఆనందబాబుకు కబురు పంపింది. దశరయ్య చనిపోయిన తరువాత. తనకు వివాహమైన తరువాత ఆనందబాబు జానకమ్మ ఇంట్లో కాలు పెట్టలేదు. కాని మరణశయ్య మీద వుండి కబురు పంపిన జానకమ్మ మాట త్రోసిపుచ్చలేక జానకమ్మ ఇంటికి వచ్చాడు. తన వద్ద వున్న ఆస్తి ఎలా ఎవరికి సంక్రమణ చేయాలో ఆనందబాబుకు చెప్తూవుండగానే శివరామకృష్ణయ్య మహాలక్ష్మిఇంటిలోకి అడుగుపెట్టారు. వారిని చూడగానే మళ్ళీ మూర్ఛ వచ్చినట్లు జానకమ్మ నటించింది.



ఆనందబాబు వెంటనే యింటి బయటకు వెళ్ళాడు. జానికమ్మ మూర్ఛ నటనని గోవిందు ఆనందబాబు చెవిలో వూదాడు. శివరామకృష్ణయ్య. మహాలక్ష్మి ఇంట్లో లేనప్పుడు తనను పిలవమని చెప్పి ఆనంద బాబు తన చేంబర్సుకువెళ్ళి జానకమ్మ వీలు నామా ఆమె అభీష్టప్రకారం వ్రాయించాడు. గోవిందు నుంచి కబురుకై వేచివున్నాడు.

మహాలక్ష్మి. శివరామకృష్ణయ్యలు చాలా ఓపికగా రాత్రంతా అమ్మ మంచం దగ్గర వడిగాపులుగాచారు. డాక్టరు భద్రం వచ్చిచూసి జానకి బి.పి. ఎక్కువగా వున్నదని. ఏదో మానసిక ఆందోళన పడుతున్నదని మత్తుమందిచ్చి వెళ్ళాడు. మైకంలోనున్న జానకమ్మతో మహాలక్ష్మికి ఏమీ నిమిత్తంలేదు కదా— శంకరరావును తీసుకొని స్టేషనుకు వెళ్ళింది. మధ్యాహ్నం భోజనం వేళకు ముందు జానకమ్మకు తెలివి రాగా. ఆమెకు గంగి భోజనం పెడుతుండగా గోవిందు వెళ్ళి ఆనందబాబును పిల్చుకొని వచ్చాడు. రాగానే వీలునామాసంతకం జానకమ్మచేత చేయించి సాక్షి సంతకాలు గంగి గోవిందుల చేత చేయించాడు.ఆ వీలునామా జేబులో పెట్టుకొని ఆనంద్ బాబు వెళ్ళిపోయాడు.

సాయంకాలం మహాలక్ష్మి శంకరరావు. శివరామకృష్ణయ్య సమేతంగా యిల్లు చేరింది. రాగానే జానకమ్మ చావు కబురు తెలిసింది. మహాలక్ష్మి జానకమ్మ మీద పడి బావురుమంది. అంత దుఃఖం అమ్మకోరకో. అమ్మ ఆస్తికోరకో దేవునికే ఎరుక! మురళీకృష్ణకు టెలిగ్రాం పంపారు. రెక్కలు కట్టుకుని అతను మద్రాసునుంచి వచ్చి ఆమెకు చేయవలసిన దినవారాలన్నీ సక్రమంగా చేశాడు. వెంటనే మద్రాసు బయలుదేరాడు. వెడుతున్నమురళీకృష్ణనుఅడ్డగించి "నాకేమి దారి అన్నా" అని మహాలక్ష్మి నిలదీసింది. బహుశా అదే మొదటి సారేమో మురళీకృష్ణను 'అన్నా' అని సంబోధించటం.

"గోదారి చెల్లీ" అని మురళీకృష్ణ వెళ్ళాడు. బహుశా మురళీకృష్ణ చెల్లి అనటమూ ఆదేఆఖరు సారేమో.

ఈ నాటకాన్నంతా చూస్తూవున్న గంగి గోవిందులు—

"పావమ్మగారూ! అమ్మగారు వీలునామా వ్రాయించారు. మీకు బెంగెందుకు" అని లచ్చిపావను సముదాయించబోయారు.

"ఎప్పుడు" అని మూడు స్వరాలు ఒక్కసారే ధ్వనించాయి. శంకరావు. శివరామకృష్ణయ్యలు తమ ఆసనాలనుంచి దిగ్గున లేచి గోవిందు దగ్గరకు వెళ్ళారు. అప్పుడే ఆనందబాబు కనకదుర్గ సేవామందిరం కార్యదర్శి ఇంట్లో కాలుపెట్టారు.

ఆనందబాబు ఆ కార్యదర్శికి "రేపు ఈ యిల్లు 11 గంటలకు వేలం వేస్తాం. మీరు వచ్చి ఆ చందాను గ్రహించవచ్చు" అని చెప్పాడు. అది విని మహాలక్ష్మి కుప్పకూలిపోయింది. ఆమె స్నేహితులిద్దరూ ముక్కుమీద వ్రేలువేసుకున్నారు. "అమ్మ నాకింత ద్రోహం యెందుకు చేసిం"దని ఒకటే రోదన ఆరంభించింది మహాలక్ష్మి. "జానకమ్మ మా మంచిపని చేసింది. లచ్చిపావకు మా మంచి పాఠం!" అని గోవిందు అంటూ గంగి చెయ్యి పట్టుకుని యింటిబైటకొచ్చి వాకిలి మెట్లమీద కూర్చున్నారు.

జానకమ్మ తన కాపురంలో చిచ్చుబెట్టుకుంటే— లచ్చిపావ అందరి కాపురాలూ కూలబెట్టింది గదాని గంగి దీర్ఘాలు తీస్తూ అన్నది. "మనకెందుకే అన్నింటికి దేవుడున్నాడు- మనం ఇంటికిపోదాం" అని లేచి యింటికి వెళ్ళబోతున్నారు. అప్పుడే లచ్చిపావ రివ్వున ఇంట్లోనుంచి వచ్చి బందరు కాలువ త్రోవ పట్టింది. ఆ వెనుకనే శనిగ్రహాలు శివరామకృష్ణయ్య. శంకరరావులు దిక్కుదోచక నోరు తెరుచుకొని మహాలక్ష్మి వంక వెర్రి చూపులు చూస్తున్నారు. ఆనందబాబు శ్రీ కనకదుర్గ సేవా మందిరం కార్యదర్శికి కాగితాలు అందించి కారులో వెళ్ళిపోయాడు.

## సూక్తిసుధ

సర్వః సర్వం నజానాతి
సర్వజ్ఞో నాస్తి కశ్చన
నైకత్ర పరి నిష్ఠాస్తి
జ్ఞానస్య పురుషే క్వచిత్॥

ప్రతివాడూ ప్రతి విషయాన్నీ- అంటే అన్ని విషయాలనూ తెలుసుకోలేడు. సర్వజ్ఞుడైనవాడు ఒక్కడు కూడా ఉండటం సంభవం కాదు. అంటే విజ్ఞానమంతా ఒకే పురుషునిలో ఉండదుగాక ఉండదు.

—మహాభారతం

